# పత్రికా ప్రకటన

**తేది:09.11.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వర్శిటీ విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో "జాతీయ సేవా పథకం"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్శిటీ ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు విద్యార్థినీ విద్యార్థులకు విద్యతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. వర్శిటీ జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాలన్నింటిలోనూ విశేషమైనటువంటి సేవా కార్యక్రమాలను చేపట్టి గ్రామం యొక్క పరిపూర్ణ అభివృద్ధికి తోడ్పడటానికి సదా ప్రయత్నిస్తుందని తెలియజేశారు. విద్యార్థి యొక్క సర్వతో ముఖ అభివృద్ధికి విద్యతో పాటు సామాజిక స్పృహ మరియు సామాజిక సేవ యొక్క ఆవశ్యకత ఎంతో అవసరమని తెలియజేశారు.

జాతీయ సేవా పథకం వర్శిటీ సమన్వయకర్త ఆచార్య యశోద మాట్లాడుతూ... ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యము, లక్ష్యాలు మరియు వాలంటీర్లు చేపట్టవలసినటువంటి కార్యక్రమాలను వివరించారు. దేశాభివృద్ధి విద్యార్థి శక్తి సామర్థ్యాలు మరియు సేవా దృక్పథం పై ఆధారపడి ఉంటాయని అందుకని విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు అంఎదరూ కూడా తమ వంతు సేవలను అందించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వీలైనంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వాలంటీర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.సాయి కిషోర్ జాతీయ సేవా పథకం యొక్క విధివిధానాలను తెలియజేసే ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ కొరకు కాకుండా సమాజ శ్రేయస్సుకై తమ యొక్క శక్తి సామర్థ్యాలను ఉపయోగించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని అందుకని విద్యార్థులు గ్రామ సేవలో చురుగ్గాప ఆల్గొనాలని తెలియజేశారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆపీసర్ డా.శోభ రాణి మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో ప్లాస్టిక్ వినియోగము ఒకటని, ప్లాస్టిక్ వాడకం అనేక రోగాలకు కారణమవుతుందని కావున దానిని సమూలంగా నిర్మూలించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దీని కొరకు విద్యార్థులు విద్యార్థులు చక్కటి సేవలు అందించాలని పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కళావతి మాట్లాడుతూ... విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను సమాజ సేవకై వినియోగించాలని తద్వారా సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వర్శిటీ విద్యార్థినీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


Awareness Programme on NSS
Motto of NSS
NOT ME, BUT YOU
Join NSS

